## క్లుప్తంగా

### ముఖ్యమంత్రి సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలి

**సిరిసిల్ల అర్బన్:** ముఖ్యమంత్రి సహాయ నిధి పథకాన్ని నిరుపేదలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సూర దేవరాజు అన్నారు. శుక్రవారం చంద్రంపేటలో మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. నూనె శ్రీనివాస్, గుడిసెట్టి బాలరాజ్, కత్తెరపాక ఎల్లయ్య, తడుక వెంకటేశం, కోడం నాగభూషణం, మచ్చ ఎల్లయ్య, కలీం, శంకర్, లక్ష్మణ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

### కేటీఆర్ విమర్శలు మానుకోవాలి

**ఎల్లారెడ్డిపేట:** మాజీ మంత్రి కేటీఆర్ నర్మాల పర్యటనలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై చేసిన విమర్శలు సరికాదని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య అన్నారు. రాచర్ల బొప్పాపూర్ శివారులోని సింగసముద్రం అలుగు వద్ద శుక్రవారం కాంగ్రెస్ నాయకులు పూజలు చేశారు. ఏఎంసీ చైర్మన్ సాబేరా బేగం, వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి, సద్ది లక్ష్మారెడ్డి, గౌస్, శ్రీనివాస్, గోపాల్, బాబు, బుచ్చాగౌడ్, దేవేందర్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

### స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్‌దే విజయం

**ముస్తాబాద్:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్‌దే విజయమని సెస్ మాజీ డైరెక్టర్ కొమ్ము బాలయ్య అన్నారు. గూడెంలో స్థానిక సంస్థల ఎన్నికలపై శుక్రవారం సమావేశం నిర్వహించారు. బుర్ర నారాయణగౌడ్, శ్రీధర్, శాడ శ్రీనివాస్, కుర్ర సావిత్రి, సంతోష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటు

**ఎల్లారెడ్డిపేట:** ఓవైపు యూరియా లేక, కరెంట్ రాక, ఎరువులందక రైతులు కాంగ్రెస్ ప్రభుత్వానికి శాపనార్థాలు పెడుతుంటే.. తమ పాలనపై కాంగ్రెస్ నాయకులు గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వరుస కృష్ణహరి అన్నారు. రాచర్లబొప్పాపూర్ సింగసముద్రం వద్ద కాంగ్రెస్ నాయకులు కేటీఆర్‌పై చేసిన విమర్శలను తీవ్రంగా ఖండించారు. రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షుడు గుండారపు కృష్ణారెడ్డి, నాయకులు గుల్లపల్లి నర్సింహారెడ్డి, అందే సుభాష్, శ్రీనివాస్‌రెడ్డి, దేవరాజు, రామ భీమేశ్వర్ తదితరులున్నారు.

### స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి

**తంగళ్లపల్లి:** రాబోయే స్థానిక ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలని, గ్రామ పంచాయతీల్లో కాషాయ జెండా ఎగరేయాలని మండల అధ్యక్షుడు వెన్నమనేని శ్రీధర్‌రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండలస్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఇటీవల పదవులు పొందిన జిల్లా కోశాధికారి ఆసాని రామలింగారెడ్డి, జిల్లా మీడియా కన్వీనర్ కాసుగంటి రాజురావును సన్మానించారు. జిల్లా కన్వీనర్ కోల ఆంజనేయులు, జూకంటి అఖిల్, ప్రధాన కార్యదర్శి ఇటికల రాజు, కోసిని వినయ్, రెడ్డిమల్ల ఆశీర్వాద్, కోడం భవిత, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

### సమస్యల పరిష్కారంలో విఫలం



మాట్లాడుతున్న పరశురామ్

**బోయినపల్లి:** మండల ప్రజల ప్రధాన సమస్యలను పరిష్కరించడంలో స్థానిక నాయకత్వం, శాసన సభ్యుడు, అధికారులు పూర్తిగా విఫలమయ్యారని బీజేపీ మండల అధ్యక్షుడు ఎడపల్లి పరశురామ్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం విలేకర్లతో మాట్లాడారు. ఉదారి నర్సింహచారి, గుడి రవీందర్‌రెడ్డి, బొంగాని అశోక్, కొనుకటి హరీశ్, సారంపల్లి రాజు, సుంకపాక ప్రభు, గంగాధర్ చారి, చెన్నాడి రాజిరెడ్డి ఉన్నారు.

### విద్యావలంటీర్లను నియమించాలి

**ఇల్లంతకుంట:** పదోన్నతులతో ఖాళీ అయిన ప్రాథమిక ఉపాధ్యాయుల స్థానంలో పాఠశాలల్లో విద్యావలంటీర్లను నియమించాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు మొగిలి లక్ష్మణ్ అన్నారు. శుక్రవారం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మండలంలోని వివిధ ప్రాథమిక, హైస్కూళ్లలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి రేవోజు సదానందం, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### ఉద్యమకారులపై కేసులు ఎత్తేయ్యాలి

**సిరిసిల్లటౌన్:** జిల్లా ఆవిర్భావానికి ప్రజల పక్షాన పోరాడిన వారిపై అప్పటి ప్రభుత్వం పెట్టిన కేసులు వెంటనే ఎత్తేయ్యాలని జిల్లా ఉద్యమకారులు డిమాండ్ చేశారు. శుక్రవారం కరీంనగర్ కోర్టుకు జిల్లా ఉద్యమకారులు కేసు నిమిత్తం హాజరై మీడియాతో వారి ఆవేదనను పంచుకున్నారు. ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు చొక్కాల రామ్, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ జిల్లా అధ్యక్షుడు కంసాల మల్లేశం, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వీరవేణి మల్లేశం, రజక సంఘం జిల్లా కార్యదర్శి మైలారం తిరుపతి, మైనారిటీ జిల్లా నాయకుడు ఎండీ సలీం ఉన్నారు.

# ఏళ్లుగా వరద సమస్య



కుమ్మరి కుంట నుంచి వరద నీరు వచ్చే డ్రైనేజీ



వరద తీవ్రతకు రోడ్డుపై ఇసుక మేట

**ఇల్లంతకుంట:** వర్షం పడితే ఇల్లంతకుంట గ్రామానికి వరద బెడద తప్పడం లేదు. దీనికి ప్రధాన కారణం 1992లో ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణం కోసమని ఇల్లంతకుంట గ్రామాన్ని ఆనుకొని ఉన్న కుమ్మరి కుంటకు గండి పెట్టడం. అప్పటి నుంచి వర్ష తీవ్రత ఎక్కువైనప్పుడల్లా కుమ్మరి కుంటలోని వర్షపు వరద నీరు ఇల్లంతకుంట గ్రామ బస్టాండులోకి, కట్ట దిగువన ఉన్న వీధుల గుండా బస్టాండ్ సమీప వీధుల్లోకి ప్రవహిస్తోంది. వర్షాలు తీవ్రంగా పడితే ఇళ్లలోకి, బస్టాండులోకి, దుకాణాల్లోకి వరద నీరు వచ్చి ఇబ్బందులు తప్పడం లేదు. 30 సంవత్సరాలుగా ఇల్లంతకుంట గ్రామ ప్రజలు ఈ సమస్యను ఎదుర్కొంటున్నారు. ఏ చిన్న వాన పడినా ఇల్లంతకుంట బస్టాండ్‌లోకి వరద నీరు వచ్చి రాకపోకలకు ఇబ్బందికరంగా మారుతోంది. సమస్య పరిష్కారం కోసం ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికల ముందు రూ.38లక్షల ఉపాధిహామీ నిధులతో కుమ్మరి కుంట నీరు పోయేందుకు డ్రైనేజీ నిర్మించారు. తహసీల్ కార్యాలయం నుంచి పోలీస్ స్టేషన్ వరకు నిర్మించారు. అక్కడినుంచి చిన్న డ్రైనేజీ పైపు ఉండడం వల్ల బుధవారం కురిసిన వర్షంతో రోడ్డుపై వరదలా ప్రవహించి రోడ్డుపై ఇసుక మేట వేయడమే కాకుండా రోడ్డు పక్క భాగం కోతకు గురైంది. మండల కేంద్రం కావడంతో ఈ దారి గుండా మండల ప్రజల రాకపోకలు ఎక్కువగా ఉంటాయి. పోలీస్ స్టేషన్ వరకు నిర్మించిన డ్రైనేజీ పొడిగించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

### చర్యలు తీసుకోవాలి



ఇల్లంతకుంట గ్రామాన్ని ఆనుకొని ఉన్న కుమ్మరి కుంటకు గండి పెట్టడంతో వర్షపు వరద ఇల్లంతకుంట గ్రామ వీధులు, బస్టాండులోకి వచ్చి చేరుతోంది. కుంటలోని వరద నీరు వెళ్లేందుకు తగిన చర్యలు తీసుకోవాలి. వరద వచ్చినప్పుడల్లా గ్రామంలోని కొన్ని వీధుల గుండా ప్రవహించి ఇళ్లలోకి కూడా చేరుతోంది. సమస్యను అధికారులు పరిష్కరించాలి.

– ఎర్రోజు బ్రహ్మచారి, ఇల్లంతకుంట మాజీ సర్పంచ్



**ముస్తాబాద్:** ముస్తాబాద్‌లోని మార్కెట్ ఏరియా శివాలయం వీధిలో మురుగు కాలువ ప్రమాదకరంగా ఉంది. మార్కెట్ నుంచి సింగిల్‌విండో కార్యాలయానికి వెళ్లే దారిలో ఇటీవలే సీసీ వేశారు. అయితే సింగిల్‌విండో కార్యాలయం రహదారి పక్కన ఉన్న డ్రైనేజీపై స్లాబ్ లేకపోవడంతో వాహనదారులకు ప్రమాదం పొంచి ఉంది. మురుగు కాలువపై స్లాబ్ వేస్తే రాకపోకలకు ఇబ్బంది తప్పడంతోపాటు ప్రమాదం జరగకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
రమేశ్ పంచాయతీ కార్యదర్శి సెల్: 9866964956

**వాట్సాప్ చేయండి..**
మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626

### గంజివాగు వద్ద రోడ్డు మరమ్మతు



**బోయినపల్లి:** వరదలకు బోయినపల్లి నుంచి వేములవాడ వెళ్లే దారిలో స్తంభంపల్లి గంజి వాగు హైలెవల్ బ్రిడ్జి వద్ద తాత్కాలిక రోడ్డు తెగిన విషయం తెలిసిందే. ఈక్రమంలో వేములవాడ, బోయినపల్లికి రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. స్పందించిన స్తంభంపల్లి, గుండన్నపల్లి గ్రామ ప్రజలు స్థానిక యువత సహకారంతో స్వచ్ఛందంగా శ్రమదానం చేయడానికి ముందుకొచ్చి శుక్రవారం జేసీబీ సాయంతో కల్వర్టు పైపులు వేసి దానిపై మట్టి పోశారు. పైపుల్లో పేరుకుపోయిన చెత్తను తీసి నీటి ప్రవాహం పోయేలా చేశారు.

### పంటలను ముంచెత్తిన వరద

**ఎల్లారెడ్డిపేట:** మండలంలో ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలతో వచ్చిన వరద నీరు పంటలను ముంచెత్తింది. వరి పంటలు ఆదిలోనే నీటమునగడంతో అన్నదాతలకు అపార నష్టం వాటిల్లింది. బండలింగంపల్లి, నారాయణపూర్, పదిర, సింగారం గ్రామాల వెంట మానేరు వాగు ఉధృతంగా ప్రవహించడంతో.. ఆ పరివాహక ప్రాంతంలో సాగు చేసిన వరి పంట పొలాలను ఇసుక మేటలు కమ్మేశాయి.



బండలింగంపల్లి మానేరు వాగు ప్రాంతంలో వరద నీటితో దెబ్బతిన్న పంట

### ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**కోనరావుపేట:** వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బీజేపీ మండలాధ్యక్షుడు మిరియాల్‌కార్ బాలాజీ అన్నారు. శుక్రవారం వెంకట్రావుపేట నుంచి బావుసాయిపేట గ్రామాల మధ్య మూలవాగు ఉధృతంగా ప్రవహించగా.. పరిశీలించారు. 2 గ్రామాల మధ్య రాకపోకలకు అంతరాయం ఏర్పడి ప్రజలకు ఇబ్బందులు ఏర్పడే అవకాశాలున్నాయన్నారు. గోపాడి సురేందర్‌రావు, రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.



మూలవాగును పరిశీలిస్తున్న నాయకులు

### గంగమ్మ తల్లికి తెప్పోత్సవం

**వేములవాడ:** వేములవాడ ప్రాంతంలో కురిసిన భారీ వర్షాలకు మూలవాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. పట్టణ గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో డప్పుచప్పుళ్ల మధ్య ర్యాలీ నిర్వహించి గంగాభవాని నామస్మరణతో ప్రత్యేక పూజలు నిర్వహించి నిండుగా ప్రవహిస్తున్న మూలవాగులో గంగాభవానికి తెప్పోత్సవం నిర్వహించారు.

**దరఖాస్తుల ఆహ్వానం**

**సిరిసిల్లకల్చరల్:** జిల్లాలో ఈ సంవత్సరం నుంచి నూతనంగా పూర్వ ప్రాథమిక పాఠశాలలను ప్రభుత్వం ప్రారంభిస్తోంది. ఆయా పాఠశాలల్లో టీచర్లు, ఆయాల నియామకం కోసం అర్హులైన స్థానిక మహిళల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కలెక్టర్ ప్రకటనలో తెలిపారు. టీచర్లకు ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత కనీస విద్యార్హత. పూర్వ ప్రాథమిక విద్య కోర్సు పూర్తి చేసిన వారికి బోధకులుగా ప్రాధాన్యముంటుంది. ఎంపికైన వారికి రూ.8వేల నెలసరి గౌరవ పారితోషికం అందుతుంది. ఆయాలుగా కనీసం 7వతరగతి పూర్తి చేసి ఉండాలి. వీరికి నెలకు రూ.7వేలు అందజేస్తారు. 44 ఏళ్ల లోపు వయసుండాలి. బీసీ, ఎస్సీ, ఎస్టీ ఐదేళ్లు, మాజీ సైనికోద్యోగులకు మూడేళ్లు, దివ్యాంగులకు పదేళ్ల వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.

**ఆన్‌లైన్ తరగతుల పర్యవేక్షణ**

**కోనరావుపేట:** అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ తరహా విద్యను అందించడానికి మంత్రి సీతక్క సూచనలతో కలెక్టర్ చేపట్టిన కార్యక్రమంలో అన్ని రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఆన్‌లైన్ ద్వారా ఐఐటీ, నీట్ ఫౌండేషన్ కోర్సుల తరగతులను నిర్వహిస్తున్నారు. శుక్రవారం మహిళా శిశు సంక్షేమ శాఖ తరపున మహిళా సాధికారికత కేంద్రం కోఆర్డినేటర్ బోనాల రోజా, ఫైనాన్స్ లిటరసీ రమ్య మండలంలోని మోడల్ స్కూల్, కేజీబీవీని సందర్శించారు.

**వేములవాడఅర్బన్:** ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌లో శుక్రవారం ఐసీపీఎస్ డిపార్ట్‌మెంట్ డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ కవిత ముఖ్య వక్తగా అవేర్‌నెస్ ప్రోగ్రాం నిర్వహించారు.

**నేడు దివ్యాంగ చిన్నారులకు క్యాంపు**

**వేములవాడరూరల్:** దివ్యాంగ చిన్నారుల కోసం శనివారం అసెస్‌మెంట్ క్యాంపు నిర్వహించనున్నట్లు భవిత సెంటర్ నిర్వాహకురాలు కత్తి జయలక్ష్మి తెలిపారు.

**నేడు స్పాట్ అడ్మిషన్లు**

**వీర్నపల్లి:** తెలంగాణ మోడల్ స్కూల్‌లో 6 నుంచి 10వతరగతి, ఇంటర్మీడియట్‌లో మిగిలిన సీట్లకు శనివారం స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ అశోక్ ప్రకటనలో తెలిపారు.

**నిధులు మంజూరు**

**బోయినపల్లి:** ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సహకారంతో వెంకట్రావుపల్లి, కొదురుపాక, మర్లపేట, గుండన్నపల్లి గ్రామాల్లో బతుకమ్మ తెప్పెల నిర్మాణాలకు నిధులు మంజూరైనట్లు కాంగ్రెస్ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు కూస రవీందర్ శుక్రవారం తెలిపారు.

**బలరామ జయంతి**

**సిరిసిల్లటౌన్:** బలరామ జయంతిని భారత్ కిసాన్ సంఘ్ జిల్లా కార్యదర్శి బియ్యంకార్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.

**ఎరువుల దుకాణాలు తనిఖీ**

**వేములవాడ అర్బన్:** పట్టణంలో విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఎరువుల దుకాణాలను శుక్రవారం తనిఖీ చేశారు.

### సింగసముద్రం.. జల సోయగం



**గంభీరావుపేట:** సముద్రలింగాపూర్‌లోని సింగసముద్రం పరవళ్లు తొక్కుతోంది. ఎగువ నుంచి భారీగా వరద నీరు వచ్చి చేరుతుండడంతో సింగసముద్రం పూర్తిస్థాయిలో నిండి మూడు మత్తళ్లు పోస్తోంది. జల సోయగాన్ని వీక్షించడానికి పర్యాటకులు వస్తుండడంతో రక్షణ నేపథ్యంలో అధికారులు అనుమతించడం లేదు.

### నిండిన ఎడమ కాలువ



**బోయినపల్లి:** మిడ్‌మానేరు ప్రాజెక్టు నుంచి వెంకట్రావుపల్లి వద్ద ఎడమ కాలువకు ఐదు క్యూసెక్కుల మేర నీరు విడుదల చేయడంతో ఎడమ కాలువ మీదుగా భారీగా నీరు ప్రవహిస్తోంది. కాలువ అడుగున పిచ్చి మొక్కలు పెరగడం.. కాలువ నిర్వహణ సరిగా లేకపోవడంతో చెత్తాచెదారంతో కాలువ నీరు పొంగి పొర్లుతోంది. పంట చేలలోకి నీరు చేరి పంటలు దెబ్బతింటున్నాయని రైతులు శుక్రవారం ఆవేదన వ్యక్తం చేశారు.

### అలుగు దుంకుతూ..



మత్తడి దూకుతున్న దుమాల చిట్టివాగు ప్రాజెక్ట్

**ఎల్లారెడ్డిపేట:** రాచర్లబొప్పాపూర్ శివారులోని సింగసముద్రం, దుమాల చిట్టివాగు ప్రాజెక్టులు మత్తడి దూకుతున్నాయి. ప్రజలు సింగసముద్రం, చిట్టివాగు ప్రాంతాలకు వెళ్లొద్దని అధికారులు సూచిస్తున్నారు.

### పారుతున్న సండ్రవాగు



**తంగళ్లపల్లి:** ఎగువన కురిసిన వర్షాలతో మండలంలో వాగులు పొంగుతున్నాయి. తంగళ్లపల్లి–లక్ష్మీపూర్ శివారులోని సండ్రవాగు శుక్రవారం ఉధృతంగా ప్రవహించింది.

### స్పోర్ట్స్ డే ఆకృతిలో విద్యార్థులు



**గంభీరావుపేట:** నర్మాల సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల విద్యాలయంలో స్పోర్ట్స్ డే వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులు స్పోర్ట్స్ డే అక్షరాల క్రమంలో కూర్చొని ఆకట్టుకున్నారు.

**బహుమతులు అందజేత**

**సిరిసిల్ల అర్బన్:** పట్టణ పరిధిలోని రాజీవ్‌నగర్ మినీ స్టేడియంలో శుక్రవారం స్పోర్ట్స్ డే కార్యక్రమాన్ని జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి రాందాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కబడ్డీ, వాలీబాల్, ఆర్చరీ పోటీలను నిర్వహించారు. గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ బహుమతులను రాందాస్ అందజేశారు. పీడీ సురేశ్, క్రీడల శాఖ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**వేములవాడ:** వేములవాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రాజారత్నం మేజర్ ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఫిజికల్ డైరెక్టర్ హమీద్‌ను సత్కరించారు. ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

**వేములవాడఅర్బన్:** అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బాలికలకు 100 మీటర్లు, షాట్‌పుట్, బాలురకు 200 మీటర్లు, షాట్‌పుట్ విభాగంలో క్రీడా పోటీలను కళాశాల ఫిజికల్ డైరెక్టర్ శ్రీధర్‌రావు నిర్వహించారు. విద్యార్థులకు ప్రిన్సిపాల్ శంకర్ బహుమతులను అందజేశారు.

**చందుర్తి:** నర్సింగపూర్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు కబడ్డీ, ఖోఖో, షార్ట్‌పుట్, అథ్లెటిక్స్ పోటీలను నిర్వహించారు. భారతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయుడు జితేందర్, పీడీ అశోక్ బహుమతులను ప్రదానం చేశారు.

**రుద్రంగి:** క్రీడలతో శారీరక దారుఢ్యంతోపాటు మానసికోల్లాసం కలుగుతుందని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపాల్ హరినాథ్ రాజు అన్నారు. పాఠశాలలో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు.

**2 నుంచి ఎస్‌జీఎఫ్ పోటీలు**

**ఇల్లంతకుంట:** సెప్టెంబర్ 2 నుంచి 4 వరకు మండలస్థాయి ఎస్‌జీఎఫ్ ఎంపిక పోటీలు గాలిపెల్లి హైస్కూల్‌లో నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి చెప్యాల శ్రీనివాస్‌గౌడ్ శుక్రవారం తెలిపారు. అండర్‌–14, 17 బాలబాలికలకు కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, అథ్లెటిక్స్ విభాగాల్లో పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మొదటిరోజున బాలురకు వాలీబాల్, ఖోఖో, రెండోరోజున బాలికలకు కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, మూడోరోజున బాలురకు కబడ్డీతోపాటు బాలబాలికలకు అథ్లెటిక్స్ ఉంటాయన్నారు. మండల ఎస్‌జీఎఫ్ కన్వీనర్ సీహెచ్ సంపత్‌రావు, ఆర్గనైజర్ సానబాబు పాల్గొన్నారు.

**శ్రీవారి ప్రసాదానికి వేలం**

**సిరిసిల్లటౌన్:** శ్రీశాల శ్రీలక్ష్మీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో శ్రీవారి లడ్డూ, పులిహోర ప్రసాదం అమ్మకం, కొబ్బరి కుడుకల పోగు చేసుకోవడానికి వేలం నిర్వహిస్తున్నారు. శుక్రవారం ఆలయ ఈవో మారుతిరావు ప్రకటన విడుదల చేశారు. సెప్టెంబర్ 29 నుంచి అక్టోబర్ 8 వరకు బ్రహ్మోత్సవాలు జరుగుతాయన్నారు. లడ్డూ, పులిహోర, కొబ్బరి ముక్కలు పోగు చేసుకోవడానికి టెండరుదారులు రూ.10వేలు చొప్పున ధరావత్తును దేవస్థానం పేరుతో డీడీని బ్యాంకు నుంచి అందించాలన్నారు. సెప్టెంబర్ 10న ఉదయం 11 గంటలకు టెండరు నిర్వహిస్తామన్నారు.

**కార్యవర్గం ఎన్నిక**

**ఇల్లంతకుంట:** ఎస్టీయూ మండల అధ్యక్షుడిగా అరకుటి మల్లేశం, ఉపాధ్యక్షులుగా రవీందర్‌రెడ్డి, తిరుమల, అరుణకుమారి, పద్మజ, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్, కార్యదర్శులుగా సంపత్, రాములు, శంకర్, నిర్మల, శ్రీలత, రమేశ్, కోశాధికారిగా సురేశ్, ఫైనాన్స్ కమిటీ సభ్యులుగా శ్రీనివాస్, జమురుద్ సుల్తానా, రాజ్‌కుమార్, జిల్లా కౌన్సిలర్లుగా రమేశ్, శ్రీనివాస్, దేవేందర్, అబరర్, సదానందం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

**బడి తోటతో పిల్లలకు పౌష్టికాహారం**

**తంగళ్లపల్లి:** ప్రభుత్వ పాఠశాల ఆవరణలో కూరగాయల సాగు మూలంగా విద్యార్థులకు తాజా కూరగాయలు లభించి వారికి పౌష్టికాహారం అందుతుందని ఓబులాపూర్ ప్రభుత్వ పాఠశాల హెచ్‌ఎం బండి ఉపేందర్ అన్నారు. శుక్రవారం మాట్లాడుతూ.. తమ పాఠశాలలో ఆరేళ్లుగా బడి తోటను సాగు చేస్తూ విద్యార్థుల మధ్యాహ్న భోజనానికి కూరగాయలు అందిస్తున్నామన్నారు.

## ఓటరు జాబితాలో తప్పులు సరి చేసుకోవాలి

**ఎల్లారెడ్డిపేట:** జిల్లావ్యాప్తంగా పంచాయతీ కార్యాలయాల్లో ప్రదర్శించిన ఓటరు జాబితాలో ఉన్న తప్పులను ఓటర్లు సవరణ చేసుకోవాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య అన్నారు. ఎల్లారెడ్డిపేట పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం నాయకులతో కలిసి ఓటరు జాబితాను పరిశీలించారు. సింగిల్‌విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, డైరెక్టర్ వెంకట నర్సింహరెడ్డి, నాయకులు పందిర్ల పర్శరాములుగౌడ్, బాధ రమేశ్, గుండాడి వెంకట్‌రెడ్డి, బొల్లు భూమయ్య తదితరులున్నారు.

**ఇల్లంతకుంట:** మండలంలోని 35 గ్రామ పంచాయతీల్లో ఓటరు జాబితా అందుబాటులో ఉందని ఎంపీడీవో శశికళ శుక్రవారం తెలిపారు.

**వీర్నపల్లి:** మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఓటర్ల జాబితాను శుక్రవారం ప్రదర్శించారు. ఎంపీడీవో బీరయ్య మాట్లాడుతూ.. అభ్యంతరాలుంటే శనివారం సంబంధిత కార్యాలయంలో తెలపాలన్నారు.



ఎల్లారెడ్డిపేట జీపీలో ఓటరు జాబితా పరిశీలిస్తున్న ఆగయ్య

**ముస్తాబాద్:** స్థానిక సంస్థల ఎన్నికలపై అధికారులు జారీ చేసిన ఓటరు జాబితాను రాజకీయ పార్టీల నాయకులు శుక్రవారం పరిశీలించారు. జాబితాలో ఓటర్ల మిస్సింగ్, పేర్ల సవరణ, మార్పుచేర్పులపై అధికారులనడిగి తెలుసుకున్నారు. ఈనెల 30 వరకు అభ్యంతరాలను స్వీకరిస్తామని ఎంపీడీవో లచ్చాలు తెలిపారు.

**పోలీస్ కమ్యూనిటీ ప్రోగ్రాం**

**ఎల్లారెడ్డిపేట:** బండలింగంపల్లిలో శుక్రవారం ఎస్సై రాహుల్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ కమ్యూనిటీ ప్రోగ్రాం నిర్వహించారు. ఎస్సై మాట్లాడుతూ.. సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. భారీ వర్షాలు పడుతున్న నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని కోరారు.

**యూరియా సరఫరాలో విఫలం**

**కోనరావుపేట:** తెలంగాణకు యూరియా అందించడంలో కేంద్ర ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్రం నుంచి ఉన్న కేంద్ర మంత్రులు వైఫల్యం చెందారని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు నాగరాజు ఆరోపించారు.

### జైజై గణేశా..



సిరిసిల్ల అర్బన్: 12వ వార్డు చంద్రంపేటలో కుంకుమ పూజలు



బోయినపల్లి: వెంకట్రావుపల్లి రామేశ్వర ఆలయంలో పూజలు



ఎల్లారెడ్డిపేట మార్కండేయస్వామి ఆలయంలో కుంకుమ పూజలు

9 రోజులు పూజలందుకునే గణనాథుడికి జిల్లాలో మూడో రోజు శుక్రవారం పూజలు కొనసాగాయి. భక్తులు ఉదయం, సాయంత్రం గణపయ్యకు పూజలు చేస్తూ భక్తిశ్రద్ధలు చాటుకుంటున్నారు. మండపాల వద్ద వినాయక పాటలు మారుమోగుతున్నాయి.

– సాక్షి నెట్‌వర్క్



ఇల్లంతకుంట: గాలిపెల్లిలోని సొసైటీ సర్కిల్‌లో..



ముస్తాబాద్ శివాలయం వద్ద..

### సభ విజయవంతం చేయండి

**ముస్తాబాద్:** సురవరం సుధాకర్‌రెడ్డి సంస్మరణ సభను విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా మాజీ కార్యదర్శి గుంటి వేణు కోరారు. హైదరాబాద్‌లో ఈనెల 30న రవీంద్రభారతిలో జరిగే సభకు సీఎం హాజరవుతున్నారన్నారు.